10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 పేజీలు 9



బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే..



## తప్పుడు సీసీరోడ్లకు...
# పంచాయతీరాజ్ నిధులు

కబ్జాదారులకు కల్పతరువుగా మారిన పంచాయతీ రాజ్ "ఎస్‌డిఎఫ్-సీడిఎఫ్" నిధులు..

- దుండిగల్ బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే..
- పెన్ పవర్ దినపత్రికలో వరుస కథనాలతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం..
- చర్యలపై అధికారులను ప్రశ్నించారని "పెన్ పవర్" విలేఖరిపై కేసు పెట్టిన తహశీల్దార్..
- పెన్ పవర్ ప్రశ్నించింది ప్రభుత్వ ఆస్తులు కాపాడమని..! అధికారుల ఆస్తుల వివరాలు కాదు..!
- కబ్జాదారులకు సహకరించే రెవెన్యూ యంత్రాంగంపై.. కేసులు నమోదు ఏది..? కలెక్టర్ సార్..!

- కబ్జాదారులను ప్రోత్సహించే విధంగా ఎమ్మెల్యే ప్రారంభోత్సవం..
- ప్రభుత్వ భూముల్లో కబ్జాలను.. తెలంగాణ సర్కార్ అధికారులతో ప్రోత్సహిస్తున్నట్టా..?
- 227లో షెడ్డుకు నోటీసులు..! మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్‌కి లేఖలు ప్రజల మెప్పు కోసమేనా..?

**మాధవ్ పత్తి..**
**మేడ్చల్ జిల్లా బ్యూరో,**
**పెన్ పవర్, సెప్టెంబర్ 26:**

భూ పరిరక్షణకై నియమించిన రెవెన్యూ యంత్రాంగం దారి తప్పుతోందా..? పంచాయతీరాజ్ శాఖ నిర్వాకం ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేయించడంలో అధికారుల చేతివాటమే కనిపిస్తుంది..! ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు వేస్తున్నారని..! "పెన్ పవర్" దినపత్రికలో నెలరోజులుగా వరుస కథనాలు ప్రచురించినా..! "దున్నపోతు మీద వర్షం పడిన" చందంగా సహకరించారే కానీ చర్యలు తీసుకోలేదు.. 2023 అక్టోబర్ 7న శిలాపలకంతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.. అప్పటి మహిళా తహశీల్దార్, ఆర్ఐలు, నిజాయితీగా పనులు నిలిపి వేశారు.. నాటి తహశీల్దార్ బదిలీపై వెళ్ళిన వెంటనే.. అదే ప్రొసీడింగ్, అదే సీసీరోడ్డును నిర్మించేందుకు,కొందరు అవినీతి అధికారుల సహకారంతో, కబ్జాదారులు లక్ష్యాన్ని ఛేదించారు.. రూ.2 వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు అధికారులే పునాదులు వేస్తున్నారా..? ఈ కబ్జా వ్యవహారంలో అక్రమార్కులు ఎవరు..? అధికారులా..? కబ్జాదారులా..? ఎప్పటికప్పుడు వార్తా కథనాలతో ఉన్నతాధికారులకు చేరవేసిన విలేఖరులా..? బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి కబ్జాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక అధికారులతో విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు..

-2లో



బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు వాడుకలోకి..

# త్వరలోనే డిజిటల్ హెల్త్ కార్డులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారితో ఎంతో మంది చనిపోతున్నారని.. ఇవాళ కూడా ఓ జర్నలిస్ట్ క్యాన్సర్ బారిన పడి మరణించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ విద్యానగర్‌లో (సెప్టెంబర్ 26) దుర్గాబాయ్ దేశ్ ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆసుపత్రిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నిర్ణయాలతోనే దేశ వైద్య రంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయబోతున్నామని, ప్రతి వ్యక్తి మెడికల్ హిస్టరీ వైద్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. త్వరలోనే

-9లో

# నా మీద కక్షను రేవంత్ రెడ్డి సిరిసిల్ల నేతన్నల మీద తీర్చుకుంటున్నాడు

- సిరిసిల్ల ప్రజలు, నేతన్నల మీద పగ తీర్చుకుంటున్నారన్న కేటీఆర్
- కాంగ్రెస్ హయాంలో నేతన్నల ఆత్మహత్యలు జరిగాయని విమర్శ
- కాంగ్రెస్ నిర్ణయంతో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు బంద్ అయ్యాయని విమర్శ

-9లో



# బొబ్బాఖాన్ చెరువును సందర్శించిన... "హైడ్రా" బృందం



హైడ్రా అధికారుల బృందానికి ప్రైమార్క్ నాలా కబ్జాను వివరిస్తున్న స్థానికుడు నర్సింగరావు..

బహుదూర్‌పల్లి బొబ్బాఖాన్ చెరువు లేక్ఐడి నెం.2859..



## ప్రైమార్క్ నాలా ఆక్రమణ పరిశీలించిన "హైడ్రా"..

- బహుదూర్‌పల్లి బొబ్బాఖాన్ లేక్ఐడి:2859 చెరువు అలుగుకు గండి..! వృధాగా పోతున్న నీరు..
- ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ కబ్జాదారుల పనిగా భావిస్తున్న స్థానికులు..
- చెరువులపై ఇరిగేషన్, రెవెన్యూ పర్యవేక్షణ లేకనే రెచ్చి పోతున్న ఆక్రమణ దారులు..
- ప్రైమార్క్ హైరైజ్ నిర్మాణ సంస్థ నాలా కబ్జాపై దృష్టి మళ్ళించేందు ఇరిగేషన్ ఏఈ యత్నం..
- చేసిన తప్పులను కప్పి పుచ్చుకునే విధంగా, చెరువు నాలా కాదు, పంట కాలువగా చిత్రీకరించే యత్నం..
- అక్కడే ఉన్న ప్రైమార్క్ బాధితులు, చెరువు నాలా కబ్జాను హైడ్రా అధికారలకు వివరించారు..

**హైదరాబాద్ మహానగరంలో ఓవైపు చెరువులు పరిరక్షించే దిశగా 'హైడ్రా' చర్యలపై పటిష్ఠతకు..! హైడ్రా అధికారులను, అధికారాలను, తెలంగాణ ప్రభుత్వం విపక్షాల సవాళ్ళను సైతం ఎదుర్కొంటూ..! విస్తరిస్తుంటే కబ్జాదారులకు ఏమాత్రం భయం లేకుండా పోతోంది.. తాజాగా బహుదూర్‌పల్లి బొబ్బాఖాన్ లేక్ఐడి నెం.2859 చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ కబ్జాదారులు తమ అక్రమ కట్టడాలు మునిగి పోకుండా ఉండేందుకు..! బరితెగించి 'చెరువు అలుగు'కి గండికొట్టారు..! ఈ విషయం హైడ్రా అధికారుల పరిశీలనతో తేటతెల్లం అయింది.. మరోవైపు ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల నిర్వాహకులు.. అవినీతి అధికారులకు ముడుపులు సమర్పించుకుని బొబ్బాఖాన్ చెరువు నాలాను కబ్జా చేసిందే గాక.. చేసిన తప్పులను సరిదిద్దుకోకపోగా..! ఇరిగేషన్ ఏఈ హైడ్రా అధికారులని తప్పుదోవ పట్టించేందుకు..! సంబంధిత నాలా పంటపొలాలకు వెళ్ళే నాలాగా ఇరిగేషన్ చిత్రీకరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 26:**



చెరువు అలుగుకు గండికొట్టి నీటిని బయటకు పంపిస్తున్నది చూడవచ్చు..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి గ్రామ పరిధిలోని బొబ్బాఖాన్ చెరువును "హైడ్రా" అధికారుల బృందం గురువారం సందర్శించింది..బొబ్బాఖాన్ చెరువు లేక్ఐడి నెం.2859 చెరువు మొత్తం 39 ఎకరాల పై చిలుకు విస్తీర్ణం ఉంటుంది.. చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలను, చెరువును ఆనుకుని ఉన్న పలు షెడ్లను, ఓ ఫంక్షన్ హాలును కూడా, హైడ్రా అధికారులు పరిశీలించారు..ఇరిగేషన్ ఏఈ సారా హైడ్రా బృందంతో చెరువును మాత్రమే చూపించి..! ప్రైమార్క్ టవర్‌ల కింద కబ్జాకు గురైన బొబ్బాఖాన్ చెరువు నాలా 17 గుంటల ప్రస్తావన లేకుండా దాటవేసే ధోరణితో ఇరిగేషన్ ఏఈ వ్యవహరించారని స్థానికులు ప్రైమార్క్ బాధితులు ఆరోపించారు.. ప్రైమార్క్ నాలా కబ్జాతో వర్షం పడిన ప్రతిసారీ వరద విపత్తులు అనుభవిస్తున్న..! బహుదూర్‌పల్లి శ్రీరామ అయోధ్య విల్లాల వాసులు హైడ్రా అధికారులను ప్రైమార్క్ వద్దకు తీసుకెళ్ళి..! చెరువు నాలా కబ్జాలో ప్రైమార్క్ నిర్మాణాలు ఉన్నట్లు ఆధారాలను, రెవెన్యూ, ఇరిగేషన్ నిర్వహించిన జాయింట్ సర్వే నివేదికలను చూపించి వివరించారు..




ప్రైమార్క్ ముందు నాలా కబ్జాను పరిశీలిస్తున్న అధికారులు..

అయినప్పటికీ కబ్జాదారులకు సహకరించే ధోరణితో స్థానికులు చెబుతున్నది చెరువు నాలా కాదని, పంట కాలువ అంటూనే, మరోవైపు సదరు నాలా రైతులకు అవసరం లేదని రాసిచ్చారని ఇరిగేషన్ ఏఈ సారా బాధ్యతా రహితంగా హైడ్రా అధికారులతో చెప్పడం గమనార్హం.. ఇంతలోనే స్థానికులు జోక్యం చేసుకుని, హైడ్రా అధికారుల ముందే, ఇరిగేషన్ ఏఈతో తమకు చెరువు అవసరం లేదని రాసిస్తే పూడ్చేస్తారా..? అంటూ ప్రశ్నించగా బిత్తర పోయారు.. వెంటనే హైడ్రా బృందం స్పందించి నాలా ఏదైనా పూడ్చేయకూడదని చెప్పడంతో ఇరువురి నడుమ వాగ్వాదం తెరపడింది..



హైడ్రా అధికారితో ప్రైమార్క్ బాధితుడు నర్సింగరావు, ఇరిగేషన్ ఏఈ సారా..

**ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల కింద చెరువు నాలా ఉన్నట్లు అధికారులే గుర్తించారు.. 00-10 గుంటలు నాలా స్థలం, 00-07 గుంటలు నాలా బఫర్ స్థలం కబ్జాకు గురైనట్లు రెవెన్యూ అధికారులు సర్వే నివేదికలు బాధితులకి సహచట్టం కింద అందజేశారు.. అయినప్పటికీ ఇరిగేషన్ అధికారులు కబ్జాదారులకు వత్తాసు పలకడంపై,స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..అక్రమార్కుల నుండి భారీ మొత్తంలో ముడుపులు స్వీకరించడం వల్లనే.. అధికారులు ఇంతగా సహకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు..**

